# శాంతి

# SANTI

విశ్వమానవ సాభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

April / ఏప్రియల్ -2026



**ప్రణవోధను: శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే**
**అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్ తన్మయోభవేత్**

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.
- ఋగ్వేద సంహిత

# శాంతి

# SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

VoL./ సంపుటి : 101 April / ఏప్రియల్ -2026 No./ సంచిక : 4

| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన | 2 |
| 2. | ధ్యానము | 2 |
| 3. | శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ | 3 |
| 4. | స్మృతిగానము - దివ్యజీవన సంఘము<br>అనువాదము : బ్రహ్మచారిణి పూర్ణ చైతన్య | 6 |
| 5. | జ్ఞానేశ్వరి మాతాజీ వారి షోడశీ సందర్భంగా<br>మహాత్ముల ప్రవచనాలు | 14 |
| 6. | పద్మనాభానంద సరస్వతి స్వామి-శివానంద ఆశ్రమం | 14 |
| 7. | శ్రీ ముక్తానంద మహరాజ్-ఆనంద ఆశ్రమం | 15 |
| 8. | స్వామిని పరావిద్యానంద మాతాజి | 16 |
| 9. | స్వామి కృష్ణానందస్వామి | 18 |
| 10. | పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీతో నా అనుబంధం-సుమిత్రానంద సరస్వతి | 20 |
| 11. | విశ్వపూజ - స్వామి ఓంకార్ | 22 |
| 12. | వార్తలు - కార్యక్రమములు | 25 |
| 10. | విరాళములు | 26 |

**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

**జీవిత సభ్యత్వం రూ. 1000/- లు సాలుసరి రూ. 100/-**



# ప్రార్థన

## శ్వేతాశ్వతరోపనిషత్తు

**శ్లో॥ యో దేవానాం ప్రభావశ్చోద్భవశ్చ విశ్వాధిపో రుద్రో మహర్షిః।**
**హిరణ్యగర్భం జనయామాస పూర్వం స నో బుద్ధ్యా శుభయా సంయునక్తు ॥**

**తా॥** దేవతలను సృజించి, పోషించే సృష్టికర్త, సర్వభూతాలకు ప్రభువు. పాపనాశకుడు, మహాయోగి, హిరణ్యగర్భాన్ని సృష్టించిన విధాత మాకు మంచి ఆలోచనలను ప్రసాదించు గాక!

పాపం లేదా కల్మషం ఏ రూపంలో ఉన్నా, అది సాధకుడు భగవదైక్యం కాకుండా అడ్డుపడుతుంది. కాబట్టి సాధుస్వభావం గల సాధకులను ఇది ఎంతగానో బాధిస్తుంది. ఆ బాధను తట్టుకోలేక సర్వరక్షకుడైన భగవంతునికి వారు మరల మరల మొరపెట్టుకుంటారు.

# ధ్యానము

**శ్లో॥ తస్మాత్త్వ జేత్కార్యమశేషతః సుధీః। విద్యావిరోధ్యాన్న సముచ్చయో భవేత్ ॥**
**ఆత్మానుసన్ధానపరాయణః సదా। నివృత్త సర్వేంద్రియవృత్తి గోచరః ॥**
**ఇది గౌడపాదీయకారికా సహితమాండూక్యోపనిషది ప్రథమమాగమ ప్రకరణమ్**

**తా॥** శుద్ధాంతరంగులయినవారు సర్వకర్మలను త్యజించాలి. కర్మలు జ్ఞానానికి విరుద్ధమయినవి కాబట్టి ఈ రెండింటిని కలిపి ఒకేమారు అనుసరించడం సాధ్యం కాదు. ఇంద్రియాలను కార్యకలాపాల నుండి మరలించి, మనస్సును శాంతింపజేసి, సాధకుడు నిరంతరమూ ఆత్మమీదనే దృష్టినిలిపి ధ్యానించాలి.

సముచ్చయం సాధ్యం కాదు కాబట్టి, నిస్వార్థమూ ఉన్నతమూ అయిన కర్మలతో అంతరంగ శాంతిని సాధించిన సాధకుడు మనశ్శరీరాలను సర్మకర్మల నుండి మరలించి నిశ్చలంగా శాంతంగా ఉండడానికి ప్రయత్నించాలి. శ.మ.బు. వి.ఉ.త.ల కోసం ఆరాటపడుతూ అందుకోడానికి చేసే ప్రయత్నాలే మనశ్శరీరాల కర్మకాండ ఆలోచనల కోసం పిచ్చిపరుగులు తీసే మనస్సును అదుపులో ఉంచుకొని వాటన్నిటి నుండీ మనదృష్టిని మళ్ళించి అంతర్ముఖం చెయ్యాలి. సర్వకర్మలనూ త్యజించాలి. ధ్యానంలో మనం ప్రగతిని సాధించదలచుకుంటే ఈ స్థితి తప్పనిసరిగా ఉండాలి. కర్మకూ జ్ఞానానికీ, ఇంతటి వైరుద్ధ్యం ఉండడం వలన రెండింటినీ ఏకకాలంలో మనం అన్నికర్మలనూ త్యజించి మనస్సును ధ్యానమగ్నం చెయ్యాలి. శాంతించిన శుద్ధజ్ఞానాన్ని చూడడం, ఆ జ్ఞానం మీద దృష్టి కేంద్రీకరించడం ఇదే ధ్యానం; (ధ్యానగమ్యమయిన నిధిధ్యాసనం కూడా ఇదే).

# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

**మూలం : స్వామిఓంకార్** **అనువాదం : బొప్పన అరుణాదేవి**

(గత సంచిక తరువాయి) **అధ్యాయం - 69**

## శాంతి పత్రిక – జనవరి 1964 – చికిత్సాలయంలో...

శ్రీ స్వామి ఓంకార్ గారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి మన పత్రిక పాఠకులు ప్రియమయిన భక్తులు ఆందోళన చెందుతుంటారు. కనుక ఆకస్మికంగా స్వామీజీ అనారోగ్యం పాలవడం గురించిన కొన్ని వివరాలను మీకు తెలియజేయ డానికి ప్రయత్నిస్తున్నాము. ముందుగా, వారికి అనారోగ్యంగా ఉన్నప్పుడు సేవ చేసే అవకాశం లభించినందుకు, అలాగే ఎంతో సుదూర ప్రాంతాల నుండి స్వామీజీని దర్శించడానికి వచ్చిన అనేకమంది భక్తులను కలుసుకోవటం చక్కని అవకాశంగా భావిస్తున్నాను. నిరంతరము శ్రమతో కూడిన ఆశ్రమ బాధ్యత మూలంగా అవిశ్రాంతంగా శ్రమించటము వలన స్వామీజీకి గుండెజబ్బు వచ్చింది. విశాఖపట్టణంలోని సెయింట్ జోసఫ్ వారి మేరిలాండ్ నర్సింగ్‌హోమ్‌లో చేర్పించాము. వెంటనే ఆశ్రమభక్తులకు ఈ క్రింది ఉత్తరాన్ని పంపించటము జరిగింది.

"స్వామీజీ అవిశ్రాంతంగా ఆశ్రమ కార్యక్రమాల్లో, నిర్వహణలో ఉండటము వలన ఆయన గుండె బలహీనమయింది. వైద్యులు ఆయనని వెంటనే వైద్యశాలకు విశ్రాంతి కోసం తరలించారు. స్వామీజీ మాత్రము తాను స్వర్గంలో ఉండి విశ్రాంతి తీసుకుంటూ శాంతిగా ఉండేందుకు అవకాశం లభించింది అన్నారు. ఆయన తన ప్రేమను అందరికి తెలియచేస్తూ నిరంతరము భగవంతుని దివ్యానుభూతిలో ఉండవలసిందిగా భక్తులకు సందేశము పంపించమని కోరారు."

మీ అందరికి సానుభూతి ప్రేమకు ధన్యవాదాలు.

ఆయన నర్సింగ్‌హోమ్‌లో ఉన్న కొద్దికాలములోనే మదర్ సుపీరియర్, నర్సులు, సిస్టర్లు అందరూ స్వామీజీని ఎంతో ప్రేమగా చూసుకున్నారు. స్వామీజీ కూడా వారితో కలిసిపోయి తాను కూడా ఒక క్రైస్తవ సన్యాసి లాగా భావించేవారు. చాలా ఆసక్తికరమయిన సందేశాన్ని స్వామీజీ వ్రాశారు. "స్వర్గసీమ లాంటి మేరిలాండ్‌కి ఎంతోమంది భక్తులు స్వామీజీని చూడడానికి వైద్యశాలకు వచ్చేవారు. స్వామీజీ వారు మాట్లాడకూడదు కనుక వారి సందేశాన్ని కాగితంపైన వ్రాసి ఇచ్చేవారు. అది చదివి సందర్శకులు సంతోషించేవారు. వారు మౌనంగా కొద్దిసేపు ధ్యానం చేసి వెళ్ళేవారు. స్వామీజీ ఆశయము, కోరిక ఏమిటంటే ఆయన ఆరోగ్యంగా ఉన్నా లేదా అనారోగ్యంగా ఉన్నా సరే, తన వద్దకు వచ్చిన భక్తులు ఖాళీ హృదయాలతో



తిరిగి వెళ్ళరాదు. వారు భగవంతుని దివ్యానుభూతిని ఇప్పుడే ఇక్కడే అనుభవించాలి. అందువలన స్వామీజీ వారిని భగవదనుభూతిని వారితో తీసుకొని వెళ్ళమని కోరేవారు. వారిచ్చిన సందేశము ఈ విధంగా ఉంది.

"ప్రియతములారా! శాంతి, ఆరోగ్యము, సంతోషము మిమ్మల్ని చూడటం వలన కలిగాయి. వైద్యులు నన్ను మాట్లాడకూడదు అని ఆజ్ఞాపించారు. కానీ నేను మీ అందరిలో ఆ దైవాన్ని చూస్తున్నాను. భగవంతుడు సర్వాంతర్యామి కనుక. మీరందరూ దైవానికి ప్రతిరూపాలు. భగవంతుని ఉనికిని అనుభూతి చెందటానికి ఈ విధంగా మీరందరూ నాకు దయచేసి సహకరించండి. ఇది మీ సోదరుడి ప్రార్థన. మీ అందరిని ప్రేమించే, మీ అందరి శాంతిని కోరే మీ జీవిత గమ్యమయిన మీ జన్మహక్కును పొందాలని ఆశించే మీ ఓంకార్".

స్వామీజీని మర్చిపోండి కాని భగవంతుని దివ్యానుభూతిని నిరంతరము పొందండి.

స్వామి చిన్మయానంద గారు తన శిష్య పరివారముతో కలిసి వచ్చి స్వామీజీని పరామర్శించి వెళ్ళటము మర్చిపోలేని మధురానుభూతి. ఆయన ఆశ్రమానికి శ్రేయోభిలాషి. అలాగే స్వామీజీకి పాత స్నేహితుడు. ఆయన ఎంతో జ్ఞానముతో కూడిన సందేశాలను శాంతి పత్రికకి తరుచుగా పంపించేవారు. ఆయన విశ్వశాంతి ప్రార్థన సంస్కృతము లోనికి అనువాదం చేశారు. స్వామీజీ చేసే కార్యక్రమాలను అభినందించేవారు.

'మేరిలాండ్' నర్సింగ్‌హోమ్ గురించిన నా అనుభూతులను మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను. 'మేరిలాండ్' మేరిమాత లాంటి వారికి నివాస స్థలము. మదర్ సుపీరియర్ నిజంగా జీవించి ఉన్న మేరిమాత లాంటిది. ఆమె హృదయము ప్రేమ, దయాగుణాలతో నిండి ఉండేది. యజమాని ఎలాంటివాడు అయితే అతని సేవకులు కూడా అలాంటివారే అవుతారు. అందువలన అక్కడి సోదరీమణులు అందరూ మదర్ రెయిన్ అడుగుజాడల్లో నడిచేవారే. సేవాగుణమే వారి జీవిత దృక్పథము. అందుకు బదులుగా వారు ఎలాంటి బిరుదులు, గౌరవాలు ఆశించేవారు కాదు. మేరిలాండ్‌లో నివసించే నిస్వార్థ సేవా పరాయణులు, ప్రేమమూర్తులు భగవంతునిచే ఆశీర్వదించబడిన అమృతమూర్తులు. సేవ, ప్రేమలకు వారి జీవితాలను అంకితం చేశారు. మేరిలాండ్‌లో నేను మూడురోజులు ఉండే అవకాశం లభించింది. మదర్ సుపీరియర్, ఇతర సిస్టర్ల సేవలను అంగీకరించవలసి వచ్చింది.

నా మంచి కర్మల ఫలితంగానే నేను ఇక్కడికి తీసుకురాబడ్డాను. అందువల్లనే

వారి పవిత్రమయిన జీవితాలను చూచే అవకాశం లభించింది. సెయింట్ జోసఫ్ వైద్యశాల నర్సింగ్‌హోమ్‌లాగా ఉండదు. ఒక పవిత్రమయిన ప్రార్థనా స్థలం లాగా, ధ్యానమందిరం లాగా ఉంటుంది. అందువలన ఇక్కడ ఉండే రోగులకి తాము జబ్బుతో ఉన్నాము అనే విషయమే గుర్తుండదు. ఇక్కడ ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము, రాత్రివేళల్లో ప్రార్థనలు చేస్తారు. ఇక ఆదివారము నాడు ప్రత్యేక ప్రార్థనలుంటాయి. నర్సింగ్‌హోమ్‌లోని రోగులకు స్వస్థత చేకూర్చమని అలాగే సర్వమానవాళి సంక్షేమము కోసం నిరంతర ప్రార్థనలు జరుగుతాయి. జాతి, మతము, కులము, దేశము అనే భేదభావము లేకుండా సర్వ జనులు సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తారు.

**జబమై థా తబ గురునహీం । అబ్ గురుహై మైనాహి ॥**
**కబీరనగరత ఏకమే । దో రాజా న సమాహి ॥**

**తా॥** నేనున్నంత వరకు గురువులేడు. ఇప్పుడు గురుడున్నాడు నేను లేను. కబీరూ! ఒక రాజ్యములో యిద్దరు రాజులు యిమడరు కాబోలు.

**ప్రేమ వినా ధీరజ నహీం । విరహ విన వైరాగ్ ॥**
**సద్గురు వినా జావే నహి । మన మనసాకా దాగ్ ॥**

**తా॥** ప్రేమ లేకుంటే కార్యసాధనయందు ధైర్యముండబోదు. విరహములేనిచో వైరాగ్యము లేదు. నిజమేమంటే సద్గురుడు లేక మనస్సుయొక్క కళంకము పోలేదు.

మతమనగా వ్రేలాడు మోములతో చింతగా, విచారముగా నుండుటకాదు. నిజమైన మతము నవ్వే. "ఆనందోబ్రహ్మ". ఆనందమే బ్రహ్మ స్వరూపము. రండు! రండు, ప్రపంచములోని చింతలు, దుఃఖములు, బాధలనెడి మేఘముల నన్నింటిని, దివ్యతేజస్సుతో గూడిన మన నవ్వుతో బ్రహ్మానందములో ముంచి వేయుదము. **– ఓంకార సూక్తులు**

### సాధన : దీక్ష – రమణ మహర్షి

సముద్రగర్భంలో లెక్కలేనన్ని రత్నాలున్నవి. ఒక్కసారి మునుగగానే రత్నం చేజిక్కని పక్షంలో రత్నాకరంలో రత్నాలు లేవని నిర్ధారణ చేయకూడదు. ఏవో కొన్ని సాధనలు చేయగానే నీకు భగవత్సాక్షాత్కారం కాకపోతే, అంతటితో నిరుత్సాహపడకు. దీక్షతో నీ సాధనలను సాగించు. నిస్సంశయంగా నీకు యుక్త కాలంలో భగవత్కృప కలుగుతుంది.



## స్మృతిగానము – దివ్యజీవన సంఘము

**అనువాదము : బ్రహ్మచారిణి పూర్ణ చైతన్య**



భారీహృదయంతో, లోతైన దుఃఖంతో తెలియజేయ వలసి వస్తోంది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లా (మునుపటి తూర్పుగోదావరిజిల్లా) శంఖవరం సమీపంలోని తోటపల్లి కొండలలో ఉన్న శ్రీశాంతి ఆశ్రమం యొక్క ఆధ్యాత్మిక అధిపతిగా ఉన్న పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ గారు 2025 డిసెంబర్ 26వ ఉదయం 6.40 గంటలకు తమ దేహాన్ని విడిచి పరమపదించారు. ప్రపంచవ్యాప్తంగా వేలాది ఆధ్యాత్మిక సాధకులు, భక్తులను కన్నీటి సముద్రంలో ముంచివేసి ఆమె మహాసమాధిని పొందారు.

శ్రీ శివానంద ఆశ్రమం (ది డివైన్ లైఫ్ సొసైటీ) మరియు శ్రీ శాంతి ఆశ్రమం (ది మిషన్ ఆఫ్ పీస్) మధ్య ఒక అరుదైన ఆధ్యాత్మిక బంధం ఉంది. డివైన్ లైఫ్ సొసైటీ స్థాపనకు ముందే ఈ బంధం ప్రారంభమైంది. పరమ పూజ్య గురుదేవ్ శ్రీ స్వామీ శివానందజీ మహారాజ్ గారు స్వర్గాశ్రమ కాలంలోనే శ్రీ శాంతి ఆశ్రమ స్థాపకులు అయిన పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్ (1895–1982) గారిని కలుసుకున్నారు. అనంతరం 1932 మరియు 1933 సంవత్సరాలలో స్వామీ పరమానందజీ, స్వామి ఆత్మానందజీ, స్వామి స్వరూపానందజీ అనే ముగ్గురు శిష్యులతో కలిసి కొన్ని నెలలపాటు శ్రీ శాంతి ఆశ్రమంలో నివసించారు.

**పూజ్య శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ (1931–2025)**

పూజ్య శ్రీ స్వామి ఓంకార్‌జీ మహరాజ్ గారు తమ ఆత్మకథలో ఇలా స్మరించు కున్నారు– 1930లలో తాను శ్రీ శాంతి ఆశ్రమంలో ఉన్నప్పుడు, అలాగే తరువాత శివానంద ఆశ్రమాన్ని సందర్శించినప్పుడు శ్రీ స్వామీ శివానందజీ తనపై తల్లి వంటి అపారమైన ప్రేమను కురిపించారని గురుదేవుల ఆ అపార ప్రేమ ఈ రెండు ఆశ్రమాల మధ్య భౌతిక దూరాన్ని పూర్తిగా తొలగించి, దైవసర్వవ్యాప్తి అవగాహన, విశ్వప్రేమ మరియు శాంతి, మానవసేవ అనే ఒకే లక్ష్యాలపై ఆధారపడిన ఆధ్యాత్మిక ఐక్యతను కలిగించిందని ఆయన భావించారు.

తరువాత పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి ప్రేమపూర్వక అభ్యర్థనపై, మొదట సంకోచించినప్పటికీ పరమపూజ్య శ్రీ స్వామి చిదానందజీ మహారాజ్ గారు శ్రీ శాంతి ఆశ్రమం (మిషన్ ఆఫ్ పీస్) అధ్యక్షులుగా బాధ్యత




Jnaneswari Mataji, Pujya Sri Swami Chidanandaji Maharaj, Pujya Sri Swami Omkarji Maharaj and Mataji's younger sister Kumari Shanti

స్వీకరించారు. 1982 నుండి 2008లో మహాసమాధి పొందే వరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు. ఆకాలమంతా మరియు తరువాత కూడా 2025 డిసెంబర్ వరకు పూజ్య శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ గారు శ్రీ శాంతి ఆశ్రమానికి ఆధ్యాత్మిక అధిపతిగా సేవలందించారు.

పూజ్య మాతాజీ గారు 1931 అక్టోబర్ 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సామర్లకోట సమీపంలోని పెద్దాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలు గల తల్లిదండ్రులకు జన్మించారు. వారు పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్ గారికి బంధువులు, గత జన్మ సంస్కారాల వలననే చిన్న వయస్సులోనే ఆమె ఆశ్రమ జీవితం వైపు ఆకర్షితుల య్యారని అనిపిస్తుంది. మాతాజీ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయారు. తరువాత ఆమె తల్లి, చిన్న చెల్లితో కలిసిపూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి పాదసన్నిధిలో ఉండేందుకు శ్రీ శాంతి ఆశ్రమానికి వచ్చారు. అప్పటికి మాతాజీ వయస్సు కేవలం తొమ్మిది సంవత్సరాలు మాత్రమే.

సన్యాస జీవితం స్వీకరించే ముందు స్వామి ఓంకార్ జీ గారికి ఒక చిన్న చెల్లి ఉండేది. ఆమెపై ఆయనకు ఎంతో ప్రేమ ఉండేది. స్వామీజీ 14 ఏళ్ళ వయస్సులో చదువుకోవడానికి బయట ఉన్నప్పుడు, ఆమె కేవలం 12 ఏళ్ళ వయస్సులో మరణించింది. ఆ సమయంలో తన చెల్లి చివరి క్షణాలలో తనకు దగ్గరగా ఉండలేకపోవడం వల్ల స్వామీజీ ఎన్నో రోజులపాటు తీవ్రంగా విచారించారు.


Pujya Sri Swami Chidanandaji Maharaj being received by Pujya Swami Omkarji Maharaj and Jnaneswari Mataji at Sri Santi Ashram Thotapalli, Sri Swami Devanandaji Maharaj on the left and Sri Anjaneyaluji on the right

తరువాత తన చిన్నపుస్తకం "Reincarnation of My Little Sister" లో స్వామీజీ ఇలా పేర్కొన్నారు. జ్ఞానేశ్వరి మాతాజీలో కనిపించిన సేవాభావం, భక్తి, ప్రేమ, నిస్వార్థత వంటి గుణాలు తన బాల్యంలో కోల్పోయిన చెల్లి పునర్జన్మగా ఆమె ఉన్నారని సూచిస్తున్నాయని ఆయన భావించారు.

స్వామీజీ మరింతగా ఇలా చెప్పారు:





Jnaneswari Mataji with Pujya Sri Swami Satchidanandaji Maharaj of Anandashram and Pujya Sri Swami Chidanandaji Maharaj

“బాతు నీటిలోకి వెళ్లినట్టే జ్ఞానేశ్వరి ఆశ్రమ జీవితంలో పూర్తిగా లీనమయ్యింది. ఆశ్రమంలోకి అడుగుపెట్టిన రోజు నుండి ఆమె ఆశ్రమానికి అంతర్భాగమైపోయింది. చిన్నపిల్లల అమాయకత్వంతో అందరికి సేవ చేయడం, వారి గురించి శ్రద్ధ తీసుకోవడం ఆమె స్వభావం. కొద్దిసేపటి క్రితం వంటగదిలో భోజనం వండుతూ అందరికీ పెట్టి ఉంటే, కొద్దిసేపటికి ప్రార్థనా మందిరంలో లోతైన ధ్యానంలో లీనమై ఉండేది.

చిన్నవయస్సులోనే ఆశ్రమంలో చేరినందున ఆమెకు సాధారణ విద్యాభ్యాసం చేసే అవకాశం లేకపోయింది. అయినప్పటికి తన నిరంతర కృషితో ఆమె ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో చదవడం, రాయడం నేర్చుకుంది. అలాగే పూజ్య స్వామీజీ రచనలు, లేఖలను ఇంగ్లీష్ మరియు తెలుగులో టైప్ చేయడం ద్వారా ఆయనకు సేవలందించింది.

తన యవ్వనదశలోనే ఆమె ఆశ్రమ పత్రిక 'Peace'లో చిన్న వ్యాసాలు రాయడం ప్రారంభించింది. ఆమె వయస్సు ఉన్న చాలా మంది అమ్మాయిలు సినిమాలు, నగలు, బట్టలు, వివాహం వంటి విషయాలలో ఆసక్తి చూపుతున్న సమయంలో, ఆమె ఆధ్యాత్మికత మరియు సద్గుణాలపై దృష్టి పెట్టింది. ఆమె రాసిన కొన్ని వ్యాసాలను "How I learned English from Swamiji" అనే చిన్న పుస్తకంగా కూడా ప్రచురించారు. ఆ పుస్తకం ఇంగ్లీష్ నేర్చుకోవడంపై కన్నా సద్గుణాలు మరియు ఆధ్యాత్మికత గురించి ఎక్కువగా చెబుతుంది.


Mataji addressing the devotees in Satsanga

ఎంత బిజీగా ఉన్నప్పటికీ సమీప గ్రామాలకు తన ఔషధ పెట్టెతో వెళ్ళి పేద మరియు అనారోగ్యంతో ఉన్నవారికి ప్రేమతో సేవ చేసేది. అంతేకాక, సమయం దొరికినప్పుడు వయొలిన్ వాయిస్తూ ‘‘శ్రీరామ్ జయ్‌రామ్ జయ్‌జయ్ రామ్” అని భజనలు పాడేది.

పూజ్య స్వామీ ఓంకార్ జీ మహారాజ్ గారు తరచూ ఇలా భావించేవారు–



Mataji with Pujya Sri Swami Chidanandaji Maharaj

జ్ఞానేశ్వరి తన శిష్యురాలు కంటే గురువుగా అనిపిస్తుందని. ఆమె సరళత, వినయం, ఉదారత, ధైర్యం, నిస్వార్థ సేవ వంటి సద్గుణాలలో స్థిరంగా నిలిచినందుకు ఆయనకు ఆ భావన కలిగేది.

ఒక హృదయ విదారక సంఘటన ఆమె ధైర్యం మరియు సేవాభావం ఎంత గొప్పదో తెలియజేస్తుంది. ఒక రాత్రి భారీ వర్షం పడుతున్నప్పుడు కుమారి జ్ఞానేశ్వరి డాక్టర్ సి.కె.ప్రసాద్‌రావు గారి కుటీర్‌కు భోజనం తీసుకెళ్తోంది. ఆ సమయంలో చీకటిలో ఏదో కాటేసింది. అయినప్పటికీ ఆమె పట్టించుకోకుండా ముందుగా భోజనం పెట్టి, పాత్రలు కూడా కడిగి వచ్చేసింది.

తరువాత స్వామీజీ కుటీర్‌కు చేరుకునే సమయానికి ఆమెకు నోటిలో చేదుగా అనిపించడం మొదలైంది. శరీరమంతా నొప్పి వ్యాపించింది. ఎవరో అడిగినప్పుడు ఏదో కాటేసిందని సాధారణంగా చెప్పింది. అప్పుడు అది పాముకాటు అని, విషం ప్రభావం మొదలైందని తెలిసింది. తనకు నొప్పి ఉన్నప్పటికీ ఇతరులను ఇబ్బంది పెట్టకూడదనే ఆలోచనే ఆమెకు ఎక్కువ. చివరకు దేవుని కృపతో మరియు డాక్టర్ ప్రసాద్‌రావు గారి సంరక్షణతో ఆమె కోలుకుంది.

తన ఆత్మకథలో పూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ గారు ఇలా ఆనందంగా పేర్కొన్నారు: “జ్ఞానేశ్వరిని నేను నా శిష్యురాలని పిలిచినా, నా గురువని పిలిచినా, నా చెల్లిగా లేదా నా బిడ్డగా పిలిచినా నాకు ఆనందమే. తన కోసం కాదు, ఇతరుల శ్రేయస్సు మరియు శాంతికోసం, ఆశ్రమ అభివృద్ధి కోసం జీవిస్తూ, శ్వాసిస్తూ పనిచేసే ఇలాంటి మహోన్నత, నిస్వార్థాత్మను పొందడం నాకు ఎప్పటికీ దీవెనగా అనిపిస్తుంది.”




Mataji with Sri Swami Padmanabhanandaji Maharaj at the Samadhi Shrine of Pujya Swami Omkarji Maharaj

**తెలుగు అనువాదం :**

1951 సంవత్సరం జనవరి 21న, పూజ్యశ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి జన్మదినం రోజున, స్వామీజీ మౌనయజ్ఞం (మౌనవ్రతం) ప్రారంభించి, వాల్తేరు (ప్రస్తుతం Visakhapatnam)లోని శాంతి ఆశ్రమానికి సమీపంగా ఉన్న కైలాసగిరి కొండపై దీర్ఘకాలం ఏకాంత వాసంలోకి ప్రవేశించారు. స్వామీజీ యొక్క మౌన






Sri Swami Padmanabhanandaji Maharaj attending the Shodashi Puja of Pujya Mataji, Swami Saradananda Mataji on the left and Swami Vinamrananda Mataji on the right.

యజ్ఞం మరియు ఏకాంత జీవితం ఆరు సంవత్సరాలు, అంటే 1957 వరకు కొనసాగింది.

ఆ సమయంలో ఆశ్రమ నిర్వహణ మరియు కార్యకలాపాల బాధ్యతలు అప్పుడే ఇరవై సంవత్సరాల వయస్సు గల కుమారి జ్ఞానేశ్వరి మీద పడ్డాయి. ఆమె ఆశ్రమం, దాని శాఖలు, పాఠశాలలు మరియు ఇతర సేవా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడమే కాకుండా, ప్రతిరోజు కొండపైకి భోజనం తీసుకెళ్ళి స్వామీజీకి వ్యక్తిగతంగా సేవ చేసింది. అక్కడే ఆమె స్వామీజీతో కలిసి సాధనలో కూడా కొంత సమయం గడిపేది. అదనంగా, 'Peace' అనే పత్రిక ప్రచురణ బాధ్యతను కూడా నిర్వహించేది. ఆశ్రమానికి వచ్చే భక్తులకు దర్శనం ఇచ్చి, ఆధ్యాత్మిక మార్గం గురించి మార్గదర్శనం కోరిన వారికి సహాయం చేసింది.

ఈ కాలంలో, పూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి 60వ జన్మదినోత్సవం (షష్టిపూర్తి) జరుపబడింది. స్వామీజీ కైలాసగిరిపై మౌనంలో ఉండటం వల్ల శారీరకంగా కార్యక్రమంలో పాల్గొనలేదు. అయితే కుమారి జ్ఞానేశ్వరి 1956 జనవరి 21 నుండి 31 వరకు పదిరోజుల పాటు ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఆశ్రమానికి వచ్చి ఉపన్యాసాలు, భజనలు, కీర్తనలు, పూజలు, ప్రార్థనలు, శాస్త్రీయ నృత్యాలు, హవనాలు, బిల్వ లక్షార్చన మొదలైన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ పదిరోజులలో దాదాపు నలభైవేల మందికి సత్కారంగా అన్నదానం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం జనవరి 21న జరిగే మహా అన్నదాన సంప్రదాయం ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం పదిహేను నుండి ఇరవై వేల మంది వరకు ఆశ్రమ ప్రసాదం స్వీకరిస్తూ వచ్చారు. అయితే ఇటీవలి కరోనా మహమ్మారి కారణంగా అది తాత్కాలికంగా నిలిచిపోయింది.

ఆధ్యాత్మిక మహిమ కలిగిన వ్యక్తిత్వం మరియు పూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి ఆధ్యాత్మిక కుమార్తెగా ఉన్న కారణంగా, పూజ్య మాతాజీ స్వామీజీకి సహజ వారసురాలిగా భావించబడ్డారు. అయినప్పటికీ, ఆమె ఎలాంటి పరిపాలనా పదవిని స్వీకరించలేదు. అందువల్ల పూజ్య స్వామీజీ, అప్పటికే 'The Divine Life Society' అధ్యక్షుడిగా ఉన్న పరమ పూజ్య శ్రీ స్వామి చిదానందజీ మహారాజ్‌ను శ్రీ శాంతి ఆశ్రమ (Mission of Peace) అధ్యక్షుడిగా అదనపు బాధ్యత స్వీకరించమని కోరారు. అందుచేత 1982 జనవరిలో స్వామి చిదానందజీ మహారాజ్ శ్రీ శాంతి ఆశ్రమ అధ్యక్షుడిగా ప్రకటించబడ్డారు.



Shodashi Puja

కొన్ని నెలల తరువాత, 1982 జూన్ 10న పూజ్యశ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్ తన దేహాన్ని విడిచి పరమ చైతన్యంలో లీనమయ్యారు. ఆ తరువాత పూజ్య మాతాజీ శ్రీ శాంతి ఆశ్రమ ఆధ్యాత్మిక అధిపతిగా నిలిచారు. అయినప్పటికీ ఆమె తన కోరిక ప్రకారం ఎలాంటి అధికారిక పదవి చేపట్టలేదు. అప్పటినుండి పూజ్యశ్రీ స్వామి చిదానందజీ మహారాజ్ మరియు పూజ్య మాతాజీ ఇద్దరూ తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ, వరుసగా 2008 మరియు 2025 సంవత్సరాలలో పరమ చైతన్యంలో లీనమయ్యారు.


పూజ్య మాతాజీ శాంతి ఆశ్రమ కార్యకలాపాలను సమర్థంగా నడిపించారు. తోటపల్లి మాతృఆశ్రమం, వాల్తేరు (విశాఖపట్నం) ఆశ్రమం, కాకినాడ ఆశ్రమం, కోటగిరి ఆశ్రమం అలాగే తోటపల్లి, విశాఖపట్నం మరియు కోటగిరిలోని పాఠశాలలు మరియు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, పూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ స్థాపించిన ఆదర్శాలకు కట్టుబడి నిలిచారు. చిన్న విషయాలలో కూడా ఎలాంటి రాజీ లేకుండా ఆశ్రమ నియమాలను పాటించారు. ఇప్పటికీ ఆశ్రమంలో పత్రికలు, టెలివిజన్‌లు లేదా ఎయిర్ కండీషనర్లు లేవు. అయితే ఆధ్యాత్మిక అధిపతిగా ఆమె నిజమైన సాధకులకు అపారమైన సహాయం, మార్గదర్శనం మరియు ఆశీర్వాదాలను అందించి, వారు నిరంతర ధ్యానం మరియు సాధనలో అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించారు.

ఆమె శరీరరూపంలో చిన్నగా, సున్నితంగా కనిపించినప్పటికీ, ఆమె నిశ్శబ్ద ఆధ్యాత్మిక ప్రభావం ఆమె సమీపానికి వచ్చిన వారి హృదయాలను లోతుగా తాకేది. చాలామందికి తెలియకుండానే కళ్ళలో ఆనందభాష్పాలు వచ్చేవి. ఆమె అరుదుగా ఉపన్యాసాలు చేసేవారు; కానీ ఆమె పలికిన కొద్దిమాటలే అత్యున్నత తత్త్వం మరియు ప్రాయోగిక జ్ఞానంలో నిండి ఉండి, వినేవారి హృదయాలలో లోతుగా దిగేవి. ఆమె అనేకమందికి ఆధ్యాత్మిక శక్తికి మూలంగా నిలిచినా, వ్యక్తిగతంగా ఎంతో వినయంగా ఉండేవారు.

మాతాజీకి 1950లో గురుదేవ శ్రీ స్వామి శివానందజీ మహారాజ్ వారి మొదటి దర్శనం కలిగింది. తరువాత ఆమె పూజ్య స్వామి ఓంకార్ జీ తో కలిసి శివానంద ఆశ్రమాన్ని సందర్శించి, గురుదేవ్ తమ దేహాన్ని విడిచే ముందు పలుమార్లు వారి సమీపంలో ఉండే అవకాశం పొందారు. తరువాత కూడా ఆమె అనేకసార్లు ఆశ్రమాన్ని సందర్శించారు. ఒకసారి బద్రీనాథ్‌రోడ్డులోని కౌడియాలా ప్రాంతంలో ఉన్న చిన్న



కుటీరంలో నలభైరోజులు ఏకాంత సాధనలో గడిపారు. ఆమెకు ఎంతో ఇష్టమైన మరో స్థలం పప్పా రామదాస్ జీ స్థాపించిన ఆనందాశ్రమం. భక్తుల ఆహ్వానం మేరకు ఆమె దక్షిణాఫ్రికా, మారిషస్ మరియు కెనడా దేశాలకు కూడా ప్రయాణించారు. ఆమె మార్గదర్శకత్వంలో 2016 సంవత్సరంలో శ్రీ శాంతి ఆశ్రమ స్థాపన శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. 94 సంవత్సరాల జీవితంలో మాతాజీ అనేక కష్టాలు, సవాళ్ళు మరియు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఒక్కక్షణం కూడా ఆందోళన లేదా కలత లేకుండా వాటిని అధిగమించి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఆమెను ఒక్కసారి అయినా దర్శించినవారు, ఆమె సమీపంలో అనుభవించిన గాఢమైన శాంతిని, ఆమె కరుణామయ దృష్టిని మరియు మృదువైన చిరునవ్వును జీవితాంతం మరచిపోలేరు.



Sri Swami Muktanandaji Maharaj of Anandashram, Sri Swami Padmanabhanandaji Maharaj, Swami Vinamrananda Mataji and Swami Saradananda Mataji of Santi Ashram honouring and serving the 16 Mahatmas

విడిపోవాల్సిన సమయం వచ్చినప్పుడు దానికి ఒక కారణం ఉంటుంది. డిసెంబర్ 22 రాత్రి మాతాజీకి ఆకస్మిక ఆరోగ్య సమస్యలు వచ్చాయి. రెండురోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన తరువాత, డిసెంబర్ 26 ఉదయం 6:40 గంటలకు ఆమె దేహాన్ని విడిచారు. మరుసటి రోజు ఆమె భౌతికదేహాన్ని పూజ్య స్వామి ఓంకార్ జీ సమాధి మందిరానికి సమీపంలోని స్థలంలో దహనం చేశారు. మహాత్ములకు పదహారవ రోజు నిర్వహించే శుభమైన షోడశిపూజ 2026 జనవరి 10న నిర్వహించ బడినది.

ప్రతి సంవత్సరం జనవరి 21న పూజ్య స్వామి ఓంకార్ జీ మహారాజ్ వారి జన్మదినోత్సవం ఘనంగా జరుపబడుతుంది. ఈ కార్యక్రమానికి సాధారణంగా పూజ్య స్వామి చిదానందజీ మహారాజ్ అధ్యక్షత వహించేవారు. 2004 సంవత్సరంలో ఆయన తరఫున స్వామి పద్మనాభానందజీ మహారాజ్ వారిని ప్రతినిధిగా పంపించారు. ఇదే విధంగా పూజ్యమాతాజీ వారి షోడశి పూజ కార్యక్రమానికి కూడా స్వామి పద్మనాభానందజీ మహారాజ్ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ఆనందాశ్రమానికి చెందిన స్వామి ముక్తానందజీ, కైలాశ ఆశ్రమానికి చెందిన స్వామీ మేధానందజీ, యోగద సత్సంగ సంస్థకు చెందిన



Gathering of Mahatmas for the Shodashi Puja

స్వామి స్మరణానందజీ, చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి సత్యాత్మానందజీ మరియు స్వామి విజయానందజీ, స్వామిని పరవిద్యానంద మాతాజీ, యోగాచార్య శ్రీ టి.ఎల్.నర్సింహరావు గారు, రాచపల్లి శ్రీ రమణాశ్రమానికి చెందిన స్వామి రామానందజీ, స్వామిని సుమిత్రానంద మాతాజీ మరియు మరికొంతమంది స్వామీజీలు పాల్గొన్నారు. పూజ అనంతరం అందరూ పూజ్య మాతాజీకి తమ నివాళులు అర్పించారు. కార్యక్రమం పదహారు మహాత్ములకు భిక్షా సమర్పణతో పాటు మహా అన్నదానంతో ముగిసింది.

గత కొన్ని శతాబ్దాలుగా పూజ్య మాతాజీ ఆశ్రమ బాధ్యతలను నిర్వహించడానికి స్వామి వినమ్రానంద మాతాజీని తీర్చిదిద్దారు. 1999 నవరాత్రి సందర్భంగా పూజ్య స్వామి చిదానందజీ మహారాజ్ చేత ఆమెకు సన్యాసదీక్ష కూడా ఏర్పాటు చేశారు. అందువల్ల పూజ్య మాతాజీ వారి ఆశయానుసారం స్వామిని వినమ్రానంద మాతాజీ శ్రీ శాంతి ఆశ్రమ ఆధ్యాత్మిక అధిపతిగా ప్రకటించబడ్డారు. ఆమెకు సహాయంగా 2022లో సన్యాసం పొందిన స్వామి శారదానంద మాతాజీ సేవలందిస్తారు.

జ్ఞానేశ్వరి మాతాజీ వంటి మహానుభావులు శరీరం విడిచిన తరువాత కూడా ఎప్పటికీ మరణించరు; వారు నిత్యజీవులు, అమరులు.

పరమపూజ్య గురుదేవ్ శ్రీ స్వామి శివానందజీ మహారాజ్, పరమ పూజ్య శ్రీ స్వామి ఓంకార్ జీ మహారాజ్, పూజ్య శ్రీ స్వామి చిదానందజీ మహారాజ్ మరియు పూజ్య శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి కృపాశీర్వాదాలు అందరిపై ఎల్లప్పుడూ కురియాలని ప్రార్థిద్దాం.

**సర్వలోకాలకు శాంతి కలుగుగాక!**



## జ్ఞానేశ్వరి మాతాజీ వారి షోడశీ సందర్భంగా మహాత్ముల ప్రవచనాలు
## పద్మనాభానంద సరస్వతి స్వామి

**-శివానంద ఆశ్రమం**

సం॥2000 వరకు స్వామి చిదానంద శ్రీ శాంతి ఆశ్రమాన్ని ప్రతీ సంవత్సరం సందర్శిస్తూ ఉండేవారు. తరువాత వారి అస్వస్థత కారణంగా నేను రావడం జరిగింది. నేను మొదట ఇక్కడకు వచ్చిన నా మొట్టమొదటి అనుభూతి అపారమయిన శాంతి. దీనికి కారణం ఆశ్రమం ఊరికి దూరంగా, అనేక చెట్లతో అలరారుతూ, చాల తక్కువ మంది జనాలతో ఉండటం వలన అని మొదట్లో అనుకున్నప్పటికి, పూజ్య మాతాజీ సన్నిధిలో, సమక్షంలో ఆమెతో జరిపిన సంభాషణలో ఆమెలో శాంతిని నేను తెలుసుకున్నాను. మాతాజీ సాక్షాత్తు జ్ఞానస్వరూపం. ఆ జ్ఞానము ద్వారా ఆమె ఈ శాంతి పొందుతున్నారు. గురువు ఎన్నడూ కూడా మరణించరు. గురువు విశ్వచైతన్యంగా ఉంటారు. మన అందరిలో ప్రవేశించి ఆవిడ మార్గదర్శకత్వం చేస్తున్నారు. 'దర్శనాత్ ఏవ సాధన' సకల తీర్థములు, సకల దేవతామూర్తులు అవన్నీ కూడ మనకు దీర్ఘకాలము పవిత్రతను, శాంతిని ఇవ్వలేకపోవచ్చు. కాని ఒక నిజమైన సాధువు యొక్క దర్శన మాత్రముచే పవిత్రత, శాంతి లభిస్తాయి. ఆవిడ సమక్షంలో సకల సంశయాలు నివృత్తి అవుతాయి. పవిత్రత అనేటటువంటిది సత్సంగంద్వారా లభిస్తుంది. భాగవతంలో సాక్షాత్తు శ్రీకృష్ణుడు కూడ "నాకు కూడ సత్సంగం కావాలని" చెప్పియున్నారు ఎందుకంటే మహాత్ముల సమక్షంలో మనం సత్సంగం చేస్తే మునిగా వారిలో వున్న ఆ జ్ఞానాన్ని, వారిలో వున్న శాంతిని, మెరుగైన భావాన్ని, సమదర్శనం అంటే అందరినీ ఒకేలా చూడడం తెలుస్తుంది. అటువంటి మహాత్ములను మనం అనుసరించగలిగితే, వారి పాదధూళిని స్వీకరిస్తే మనం పవిత్రమవుతాము. మహాత్ములని మనం కొనియాడడంకాదు. వారిని మనం గుర్తించాలి. వారిని మనలో స్వీకరించడమే నిజమైన సాధన.

శీలసంపదను వృద్ధిచేసి, మనోబలాన్ని పెంపొందించి బుద్ధిని వికసింపజేసి, స్వశక్తితో విశ్వాసాన్ని పెంచే విద్యే మనకు కావలసింది.

మనసును నిరోధించి, ఏకాగ్రం చేయడమే విద్యాభ్యాసానికి పరమగమ్యం. కానీ విషయ సేకరణ కాదు.

అజ్ఞానులకు వెలుగు చూపండి. విద్యావంతులకు మరింత వెలుగుచూపండి. ఆధునిక విద్యపెంచే అహంకారానికి అంతులేకుండా పోతూంది.

**-స్వామి వివేకానంద**

## శ్రీ ముక్తానంద మహరాజ్

**-ఆనంద ఆశ్రమం**

శ్రీ మాతాజీని ఎప్పుడు కలిసినా మూడు ముఖ్యమయిన లక్షణాలను గమనించాను. సహజంగా, చాల సాధారణంగా, వినయంగా విధేయంగా ఉండేవారు. ఎవరయినా ఆవిడిని కలవాలంటే తల్లి దగ్గరికి వెళ్ళినంత చనువుగా వెళ్ళేవారు. ఇటువంటి షోడశి కార్యక్రమములలో మనం పాల్గొనవలసి రావడం చాలా అరుదు. ఆవిడ ఈ శరీరాన్ని విడిచిపెట్టిన సందర్భంగా మనము ఈ కార్యక్రమము చేసుకుంటున్నాము. నిజానికి మహాత్ముల తత్వం ఎలాంటిది అంటే వారు వారికోసం ఏమీ చూడరు. ఇది వారి కోసం కాదు, మనకోసం, మనము చేసుకుంటున్నాము. వారిని కలవాలంటే ఎంతో దూరం నుంచి ఇక్కడికి రావడం జరిగేది. కానివారు ఇప్పుడు అంతటా వ్యాపకమయిన స్వరూపంగా ఉన్నారు. వారిని ఇప్పుడు మనం ఎక్కడయినా దర్శించుకోవచ్చు. మహాత్మాగాంధీ గారు శరీరాన్ని విడిచిపెట్టినపుడు వినోభాభావే వారి దగ్గరున్న వారు గాంధీగారి భౌతికకాయాన్ని సందర్శించడానికి వెళదామని అన్నారు. అప్పుడు ఆయన “వారు శరీరాన్ని విడిచి అంతట చైతన్యంగా ఉన్నారు. కాబట్టి వారిని మనం ఇక్కడ నుండే దర్శించుకోవచ్చు. వారు అంతటా నిండిన ఆ పరమచైతన్యంలో విలీనమయ్యారు. వారిని మనం ఎప్పుడయినా, ఎక్కడయినా దర్శించుకోవచ్చు. నేను ఇప్పుడే ఇక్కడే వారిని దర్శించుకుంటున్నాను” అని చెప్పారు. జ్ఞానేశ్వరి మాతాజీ నిర్గుణ నిరాకారానికి ప్రతీక. సగుణ సాకారానికీ ప్రతీక. ఆమెలో రెండు లక్షణాలూ మనం గమనించవచ్చు. మాతాజి ఎప్పుడు పిలిచినా కాదనకుండా వెంటనే వచ్చేవారము. మాకు ఈ తోటపల్లి ఆశ్రమానికైన, కోటగిరి ఆశ్రమానికి అయినా రావడం చాలా ఇష్టం. మాతాజీలోని గొప్పతనము ఏమిటంటే ఆమెను సందర్శించిన ప్రతిఒక్కరు తను మాతాజీ చాల ఇష్టుడనని అనుకునేవారు. మాతాజీ నన్ను చాలా ప్రేమగా చూస్తారు అను అనుభూతి అందరూ పొందేవారు. మహాత్ములు మనందరికీ కేంద్రాలు. ప్రతిశక్తికి ఒక కేంద్రం ఉంటుంది. అలాగే మనందరి జీవితాలకి మహాత్ములు కేంద్రాలు అవుతారు. అట్టివారు జ్ఞానేశ్వరి మాతాజి. మాతాజి చాల తక్కువగా మాట్లాడేవారు. కాని ఆ కొద్దిమాటల లోనే మన జీవితానికి అవసరమయిన ప్రేరణ కలిగించేవారు. అమ్మగారి తత్త్వం “సమం సర్వేషు భూతేషు” పీఠాధిపతులొచ్చినా సామాన్యులొచ్చినా, ఆశ్రమ సేవకులు వచ్చినా ఆశ్రమంలో చదువుకొనే పిల్లలు వచ్చినా వారిని సమానమైన ప్రేమతో, సహజంగా, వారిని అప్యాయంగా ఆదరించడం వారి ప్రేమకు తార్కాణంగా నేను గమనించాను. ఇదే మహాత్ములు శాస్త్రాలలో చెప్పిన విషయాలు. వారు సహజంగా జీవిస్తూ, ఆ జ్ఞానం మనలో కలిగేటట్టుగా మనలో ప్రేరణ కలిగించేవారు. మన ఆత్మ జ్ఞానేశ్వరి అమ్మ అనే అనుభవం అందరికీ వుంటుంది.



## స్వామిని పరావిద్యానంద మాతాజి

“జంగల్ మే మంగళ్ హోగయా” అన్నట్లు అడవి ప్రాంతంగా ఉన్న ఈ ప్రదేశాన్ని ఒక మంగళమయినటువంటి ప్రదేశంగా తయారుచేసి మనందరికి ఇక్కడికి రావడానికి, శాంతిని పొందడానికి, మనకి పరిపూర్ణమయిన జ్ఞానాన్ని పొందించడానికి ఒక్క చక్కని అవకాశాన్ని పూజ్యశ్రీ ఓంకారస్వామివారు వారి దివ్యమైన తపోశక్తితో మనకు అందించారు. వారికి శతకోటి ప్రణామములు. ఆ బాటలోనే నడచి, వారు చెప్పినటువంటి దివ్య ప్రబోధము ఏదయితే వుందో ‘ఆధ్యాత్మిక మెఱుపులు, మౌనపు ఖడియలు’ ఈ రెండు అమ్మకి రెండు ఆయుధాలుగా, రెండు నేత్రాలుగా చేసుకుని వారు వదలివెళ్ళిన కార్యం ఏదయితేవుందో, ఆ స్థానాన్ని పరిపుష్టి చేసుకుంటూ, ఈ కార్యాన్ని నిర్వర్తించుకుంటూ మనకి ఇప్పటివరకు వున్నవారు శాంతమ్మ మాతాజి, జ్ఞానేశ్వరి మాతాజి. వారు మనకి మళ్ళీ ఇద్దరు మాతాజీలకు అప్పజెప్పివెళ్ళారు. వారు వినమ్రానంద మాతాజి, శారదానంద మాతాజి. ఆదిగురు శంకరాచార్యులవారు దశనారి సంప్రదాయాన్ని పాటించారు. గిరి, కులి, భారతి, సరస్వతి, తీర్థ, సాగర, పర్వత, వర, ఆనంద,పురి అని. అలాగే వారు మనకు జ్ఞానబోధ చేస్తారు. మనం ధర్మాన్ని పరిరక్షించడానికి శాస్త్రంతో పాటు శస్త్రం కూడా కావాలి. శాస్త్రాన్ని చదివినవారు శస్త్రాన్ని త్వరగా ధరించరు. వారు ప్రతీది సామరస్యంగా చెప్పాలని కోరుతారు. కాని శస్త్రం కూడా అవసరం అవుతుంది. శస్త్రం అవసరమయినపుడు ప్రయోగించడానికి నాగసాధువులను తయారుచేసారని అంటారు. అలాగే మన ఆశ్రమానికి కూడా ఒక నాగసాధువు వున్నారు. వారే శ్రీ సూర్య భాస్కరస్వామి. ఎలా అయితే శాంతమ్మగారు, జ్ఞానేశ్వరి మాతాజి రెండు రూపాలుగా ప్రత్యక్షం అయ్యారో, ఈ నాగసాధువు సూర్య భాస్కరస్వామి వున్నారు. అమ్మ అంటే అమ్మే. అమ్మ గురించి చెప్పాలంటే అమ్మే. అమ్మకు వేరే నిర్వచనం లేదు. ఆశ్రమానికి వచ్చిన ప్రతిఒక్కరిని ఆదరించి, తమ ఆప్యాయతను, అనురాగాన్ని పంచుతూ కావలసిన ఏర్పాట్లు చేస్తారు. వారికి ఏమేమి కావాలో, భౌతికంగా, ఆధ్యాత్మికంగా అందించేవారు. ‘శరీర మాధ్య ఖలుకర్మ సాధనం’ అన్నారు. అన్ని పనులు చేయడానికి శరీరానికి కావలసిన శక్తి, ఆహారం కావాలి. యోగం కాకుండా (మనస్సు ఆత్మకే కాకుండా) శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇచ్చేవారు. కర్మలో కుశలత్వం జ్ఞానం వల్ల వస్తుంది. జ్ఞానయోగం ద్వారానే కర్మ సన్యాసం చేయగలుగుతాము. కుశలతతో చేసిన కర్మ మనకు దాన్ని సన్యసించే జ్ఞానాన్ని కలుగచేస్తుంది. కర్మను అంతం చేసే జ్ఞానాన్ని కలిగిస్తుంది. మొదట మాతాజి విపరీతమయిన సేవ చేసేవారు. సేవచేయడం అంత సులభమయిన

విషయం కాదు. భర్తృహరి అన్నారు–"పెద్దవారిని గౌరవించి, మాటలను ఓర్చుకుంటే భీరువు అంటారు, పెద్దల మాటలకు మౌనంగా తలఊపితే మూగవాడు అంటారు, తెలిసిన సమాధానం చెబితే వాచాలుడు అంటారు. దగ్గరగా ఉంటే సంస్కారహీనుడు అంటారు. దూరంగా ఉంటే ప్రగల్భుడు అంటారు. ఓర్పులేని వారిని వంశనాశకుడు అంటారు." సేవాధర్మంలో ఉన్నవారు ఇలాంటివాటినన్నిటిని తట్టుకోవాలి. సీతాపహరణ సమయంలో లక్ష్మణుడు సీతచేత, రాముడు చేత కూడ మాటపడ్డాడు. చెంపదెబ్బ, గోడదెబ్బ కూడ తిన్నాడు. అలాగే ఎన్నో అడ్డంకులను దాటుకుంటూ తన సాధనను కొనసాగించుకుంటూ, ఆ సాధనను ఆశ్రమానికి వచ్చిన వారందరికి సాధనను చేసుకునే అవకాశం కలిపిస్తూ, మనందరినీ ఇక్కడ జమ చేశారు. అరటిచెట్టు జీవితకాలం 6 నెలలకే అయినా పిలకల ద్వారా వంశవృద్ధి చేసినట్లు, స్వామివారు జ్ఞానేశ్వరి మాతాజి ఇంకా కొందరిని తయారుచేసారు. అలాగే జ్ఞానేశ్వరి మాతాజి ఒక పరంపరను తయారుచేసారు. ఈపరంపరను ఇలాగే సాగే శక్తిని ఆ గురుదేవులు అనుగ్రహించాలి. ఇచ్చట ఒక దివ్యమైన శక్తి పనిచేస్తోంది. ఇక్కడకు వచ్చిన వారందరూ తమ మనసుల్ని ప్రశాంతత చేసుకొని తమ సాధనను కొనసాగించుకోవాలి. "స్వామి మరణించెను. ఓంకారము సజీవముగా అందరిలో నున్నది అని ఇక్కడ వున్నది. అలాగే మాతాజీ పోయెను కాని జ్ఞానం మనందరిలో సజీవముగా నున్నది. అది భౌతిక జ్ఞానం కావచ్చు, ఆధ్యాత్మిక జ్ఞానం కావచ్చు. ఆకృతులు శాశ్వతం కాదు. స్మృతి శాశ్వతం అంటారు. అంటే వారు చేసేపని శాశ్వతంగా ఉంటుంది. శాశ్వతమైన వారి స్మృతిని ఆరాధిస్తూ మీరందరూ శాశ్వతమైన శాంతిని పొందుదురుగాక!

### భర్తృహరి సుభాషితం – సుజన పద్ధతి

వాంఛా సజ్జనసంగతౌ పరగుణే ప్రీతి ర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతి ర్లోకాపవాదాద్భయమ్
భక్తిశ్శూలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలై
రేతే యేషు వసంతి నిర్మలగుణాస్తేభ్యో నమస్కుర్మహే॥

సజ్జనులతో సాంగత్యం చేయాలనే కోరికా, ఇతరుల గుణాలపై ప్రీతీ, గురువు పట్ల వినయమూ, చదువుపై ఆసక్తి, తన కాంతయందే రతీ, లోకనిందపట్ల భయమూ, శివునిమీద భక్తీ, మనస్సును నిగ్రహించుకొనే శక్తి, దుర్జనులతో సంబంధం లేకుండా వుండడమూ–ఇలాంటి నిర్మల గుణాలు కలవానికి నమస్కరిస్తున్నాము.



## స్వామి కృష్ణానందస్వామి

శంకరాచార్యులవారు వివేకచూడామణిలో సృష్టిలో మానవజన్మ లభించడం దుర్లభం. అందులో మోక్షాపేక్ష కలిగివుండడం, మహాత్ములను ఆశ్రయించడం ఇంకా దుర్లభం అన్నారు. అంటే సద్గురువులను ఆశ్రయించడం, శ్రద్ధగా సేవచేస్తూ, శ్రవణ, మనన నిధిద్యాసల ద్వారా ఆ లక్ష్యాన్ని చేరటం అనేది చాల గొప్ప విషయం. సాధు మహాత్ముల జీవితం చాల గొప్పది. జీవితంలో బ్రహ్మచర్యం ఆచరించి, ఒక ఆదర్శ మయిన జీవనాన్ని, ఒక ఆశ్రమం నిర్వహించడం, ఎన్నో విశేష కార్యక్రమాలు చేయడం, ప్రచారాలు చేయడం అనేవి చాలా విశేషమయినవి. వారిది చాల అరుదైన జన్మ. కఠోపనిషత్‌లో చెప్పినట్లు ఎన్నో ఒడిదుడుకులను, ఆటుపోట్లను ఎదుర్కొంటూ నిలబడి ఆశ్రమాన్ని నిర్వహించారు జ్ఞానేశ్వరి అమ్మవారు. వారిది చాలా అరుదైనజన్మ. భగవంతుడు అవతారం ఎత్తినపుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేస్తాడు. వారు ఎప్పుడో ఒకసారి వస్తూ ఉంటారు. ఈ మధ్యకాలంలో వారికి బదులుగా మహాత్ములకు ఆ పని అప్పగించారు. జ్ఞానాన్ని పెంపొదిస్తూ ప్రజలందరినీ ధర్మాచరణలో వుంచేపని సాధువులకు వుంది. అందుకే సాధువులకు ఎంతో గౌరవ ప్రదమయిన స్థానం వుంది. మన భారతదేశంలో హిందూ ధర్మంలో వారిని సాధు మహరాజ్ అని గొప్పగా పిలుచుకుంటారు. అటువంటి సాధుజన్మ జ్ఞానేశ్వరి ఆమ్మగారిది. భగవద్గీతలో చెప్పినట్లు ఆధ్యాత్మికమార్గంలో సాగింది. దేహముకంటె ఇంద్రియాలు, ఇంద్రియాల కంటే మనస్సు, మనస్సుకంటే బుద్ధి, బుద్ధి కంటే గొప్పదైన ఆత్మ తత్త్వాన్ని తెలిసికొని పరిశ్రమ చేయడం అనే విషయంలో జ్ఞానేశ్వరి అమ్మవారు గొప్ప సాధనలు చేసి మనందరికి ఆదర్శంగా ఉన్నారు. ఆ సాధనలన్నిటిని అనుభవంలోకి తెచ్చుకొని అమ్మగారు ఎంతో ప్రేమ, శాంతి అందించారు. మేము సం॥1998లో మొదటిసారి ఇక్కడ జ్ఞానేశ్వరి అమ్మ సన్నిధిలో పదిహేనురోజులు బ్రహ్మసదస్సు చేసాము. మా గురువుగారు పూజ్యశ్రీ శ్రీశారదా ప్రియానంద మాతాజీతో మేము ఇరవైమంది బ్రహ్మచారులం వచ్చాము. అప్పుడు జ్ఞానేశ్వరి అమ్మ మా దగ్గరవుండి ఇక్కడ మాకు కావలసిన ఏర్పాట్లు, వ్యవస్థ చేసారు. వినమ్రానంద మాతాజి కూడా వుండేవారు. మాకు వసతులు, భోజనాలు చక్కగా ఏర్పాటు చేసారు. మంచి భోజనాలు పెడుతుంటే శారదాప్రియానంద మాతాజి "రోజూ ఇలా భోజనాలు పెడుతుంటే ధ్యానం, సాధన జరగవు" అని నవ్వేవారు. వారిద్దరి మధ్య మంచి సన్నిహితత్వం ఉండేది. శారదా ప్రియానంద మాతాజి ఎల్లాయిపల్లి ఆశ్రమం స్థాపించకముందు తరుచు శాంతి ఆశ్రమమునకు వచ్చేవారుట. ఆవిడ ప్రచార విరామ సమయంలో శాంతి ఆశ్రమము

నకు వచ్చి విశ్రాంతి తీసుకునేవారు. వారి మధ్య మంచి అపేక్ష, సన్నిహితం ఉండేది. చిన్మయానంద సంస్థకి శాంతి ఆశ్రమానికి ఎంతో అనుబంధం వుంది. మాకు ఇక్కడకు వస్తే మా ఆశ్రమానికి వచ్చినట్లే ఉంటుంది. అందువల్లనే జ్ఞానేశ్వరి మాతాజి షోడశి కార్యక్రమానికి మేమందరం వచ్చాము. ఎక్కువకాలం సాధు జీవనం గడిపిన వారిలో జ్ఞానేశ్వరి అమ్మవారు ఒకరు. వారి చిన్నతనంలోనే 9 సం॥ల వయస్సులోనే ఆశ్రమానికి రావడం చాలా అరుదయిన విషయం. చిన్నతనంలోనే ఆశ్రమానికి వచ్చి 89 సం॥లు ఒక ఆశ్రమాన్ని నిర్వహించడం అరుదైనటువంటిది. చక్కగా ఆశ్రమాన్ని నిర్వహిస్తూ, ప్రేమపూర్వకంగా అందరి యెడల వుండిన ఆమె మనందరికి ఆదర్శం కావాలి. తను చేసిన ఆ సేవా కార్యక్రమాలవల్ల ఆమె తురీయావస్థను పొంది బ్రహ్మైక్యం పొందారు. ఆవిడను ఆదర్శంగా తీసుకొని మనందరం సనాతన హిందూ ధర్మాన్ని ముందుకు నడిపించి, సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

సద్గుణాలను, సేవాతత్పరతను పెంపొందించి, సింహసదృశమైన ధైర్యాన్నిచ్చి మనల్ని జీవనపోరాటానికి సిద్ధం చేయని విద్య నిరర్థకం కాదా?

ఏకాగ్రత పెంపొందే కొద్దీ ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించవచ్చు. ఎందుకంటే ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం.

ఐదు అత్యుత్తమ భావాలను సరిగా అర్థంచేసుకొని, ఆచరిస్తూ వాటితో నిత్య జీవనాన్ని మలచుకుంటే, మొత్తం గ్రంథాలయాన్నే కంఠస్థం చేసిన వారికన్నా, మీరు ఎక్కువ విద్యావంతులు.

జ్ఞాన సముపార్జనకు ప్రశాంతమైన మనస్సే ప్రధానం.

మీ శక్తిని వ్యర్థమైన మాటల్లో వృథా చేయక, మౌనంగా ధ్యానం చేయండి. మనశ్శక్తిని సమీకరించి ఆధ్యాత్మిక శక్తి జనకయంత్రంగా అవతరించండి.

గమ్యం తెలియక, నియంత్రణ లేని మనస్సు మనల్ని పతనమొందిస్తుంది. అధోగతిపాలు చేస్తుంది. నిగ్రహంతో, లక్ష్యంవైపు సాగిపోయే మనస్సు విముక్తిని ప్రసాదించి, విజయ శిఖరాలను అధిరోహింపజేస్తుంది.

భోగవాంఛలను జయించిన బుద్ధికి అపరిమితమైన శక్తి, అజేయమైన సంకల్పబలం సిద్ధిస్తాయి.

**–స్వామి వివేకానంద**



## పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీతో నా అనుబంధం

2004లో నేను శాంతి ఆశ్రమంలో మొదటిసారి మాతాజీని కలిసాను. కొండమీద శివాలయానికి వెళ్ళివస్తున్నప్పుడు వారు నన్ను చూసి పలకరించి వివరాలు అడిగారు. మాతాతగారు కలిదిండి నారాయణరాజుగారు ఓంకార స్వామివారు మంచి స్నేహితులు అని చెప్పారు. మాతాజీ నా చిన్న వయస్సులో మా ఇంటికి రెండుసార్లు వచ్చానని చెప్పారు. నాకు ప్రార్థన కాగితం ఇచ్చి ఇది మీ ప్రార్థనతో చెయ్యండి అని చెప్పారు. ఆ ప్రార్థన నా చిన్నవయస్సునుండి చేస్తున్న ప్రార్థన అని తెలిసింది. మాతాజీ ప్రేమకు మనమేమి యివ్వలేము కానీ మాతాజీ చెప్పినట్లుగా ఆ ప్రార్థన నేను ప్రతిరోజు ఎక్కడ సత్సంగం చేసినా ఓంకార స్వామి ప్రార్థనతోనే మొదలవుతుంది స్కూల్స్, కాలేజీలు, అమెరికాలో అందరూ ఇదే ప్రార్థన చేస్తున్నారని తెలిసి మాతాజీ ఎంతో సంతోషించేవారు. ఇప్పటి వరకు 21 సంవత్సరముల నుండి లక్షలమందికి ఆ ప్రార్థన నేర్పించగలిగే శక్తి, బలం మాతాజీని మొదటిసారి కలిసినపుడు, నాకు ప్రార్థనా కాగితం ఇచ్చినపుడే యిచ్చారనే నమ్మకం కలిగింది. నా జీవితకాలం వారిబాటలోనే నడవడటమే నేను జ్ఞానేశ్వరి మాతాజీకి ఇచ్చే నిజమైన నివాళి అని నమ్ముతున్నాను.

నేను శాంతి ఆశ్రమంలో ఉండాలని మాతాజీ కోరిక కానీ ప్రణవ ఆశ్రమం నిర్మాణంలో ఉండి నేను శాంతి ఆశ్రమానికి కొద్దిగా రాలేకపోయినా అమ్మ ఎప్పటికప్పుడు అందరిని ప్రణవ ఆశ్రమం వివరాలు కనుక్కుని మరల నాకు ఫోన్ చేసి రమ్మని జాగ్రత్తలు చెప్పేవారు. అమ్మ శరీరం వదిలే రెండురోజులు ముందు నేను ధ్యానంలో కూర్చుంటే సడన్‌గా పిలిచినట్లు అనిపిస్తే నా భ్రమ అనుకున్నాను. పదేపదే గుర్తుకు వస్తుంటే వారివద్దకు వెళ్తే ఎన్నో జాగ్రత్తలు చెప్పి, ప్రణవ ఆశ్రమం అభివృద్ధికి వారు యిచ్చే సలహాలు అన్నీ చూస్తే మరణంలో కూడా వారి ప్రేమను పొందిన నేను చాలా అదృష్టవంతురాల్ని అని తెలిసింది. వారి ఆశీస్సులు నాకే కాదు అందరికీ ఉన్నాయి. వారి బాటలో మాతాజీని ఆదర్శంగా తీసుకొని సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్ళాలని ప్రార్థిస్తున్నాను.

మాతా జ్ఞానేశ్వరి గారు గొప్ప జ్ఞానంతో కూడియున్న నిధి లాంటివారు. వారి ప్రేమ, ఆదరణ. జ్ఞానం అన్నీ కలసి ఒక శక్తివంతమైన పరిపూర్ణ స్త్రీమూర్తి. ఒక జ్ఞాని ఎలా ఉంటారో నాకు తెలియదు మాతాజీని చూస్తే ఇలాగే ఉంటారని. తెలుస్తుంది. అంత చిన్న వయస్సు నుండి ఆశ్రమంలో జీవించి ఏ కోరికలేకుండా.. ఎంతోమంది స్త్రీలకు ఆదర్శంగా నిలిచి తమ జీవితం పరిపూర్ణతను ఇతరులకు

ఆదర్శవంతంగా నిలిచారు. గురుభక్తి అంటే ఇదే అని నేను వారి దగ్గరే చూసాను.. స్వామీజీ చేసిన ప్రతి పనిని కాపాడుతూ, వారు ఆశ్రమం నడిపే సమయంలో వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కుంటూ చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో చిరునవ్వుతో తుది శ్వాస వరకు ఓంకార స్వామి బాటలో నడిచిన నిజమైన శిష్యులు అంటే మాతాజీ జ్ఞానేశ్వరి గారు మాత్రమే. వారి కార్యదక్షత. పరిశీలన, ప్రేమ, ఆశ్రమ భక్తులకు కావలసిన సౌకర్యాలు చూడటం ఒక పీఠాధిపతిలా కాకుండా అమ్మలాగ భక్తులు వస్తున్నప్పుడు వారే ముందుగా ఎదురు చూడటం, దగ్గర ఉండి పేరు పేరునా పలకరించి శాంతి ఆశ్రమం పేరు సార్ధకత అయ్యేటట్లుగా మాతాజీ శాంతినిండిన వదనం అన్నీ ఒక అద్భుతం. ఎంత చెప్పినా తరగని గని, జ్ఞానేశ్వరి మాతాజీ గురించి వారి బాటలో మాతాజీ ఇచ్చిన శక్తితో నడవాలని ఆభగవంతుని ప్రార్థిస్తున్నాను.

**సుమిత్రానంద సరస్వతి**

**ప్రణవ ఆశ్రమం**

## రామదాసు కథలు

## భగవన్నామమే జగద్రక్ష

ఒక సన్యాసి వద్దకు, భగవత్ప్రాప్తికోసం తపిస్తున్న సాధకుడు వెళ్ళి దైవసాక్షాత్కారానికై యేమి చేయాలని ప్రశ్నించాడు. “నిరంతరం నామజపం చేస్తూ ఆ దైవాన్నే మనసులో ప్రతిష్ఠించుకో” మని సాధువు జవాబు చెప్పాడు. ఇంత చిన్న విషయమా అని అనుకున్నాడు. నామపారాయణ మీద అతనికి సదభిప్రాయం కుదరలేదు. వేదపారాయణా, సంస్కృత, పాండిత్యం దైవసాక్షాత్కారానికి ముఖ్యం అని అతని అభిప్రాయం. వెంటనే సాధువు వద్దనుంచి సంస్కృతభాషా విశారదుడూ వేదపండితుడి వద్దకు వెళ్ళి, మీ విద్యలన్నీ నాకు నేర్పించమని కోరాడు. విద్యతో పాటు గురు శుశ్రూష కూడా చేయవల్సిందని అతను చెప్పాడు. ఆశ్రమ గోవుల పాలన చూడమని ఆ గురువు ఆజ్ఞాపించాడు. గోవుల సేవ చేస్తూ సంస్కృతం మధ్య మధ్య చదువుతూ పన్నెండేళ్ళు గడిపాడు. వేద పారంగతుడయ్యాడు. సంస్కృత విద్వాంసుడూ అయ్యాడు, గాని దైవం మాత్రం అతనికి సాక్షాత్కరించలేదు. ఇన్ని విద్యలు నేర్చినా, భగవద్దర్శనం ఎందుకు కాలేదని గురువును ప్రశ్నించాడు.

“పరమేశ్వర సందర్శనానికి విద్యలేవీ అవసరం లేదు. ఈశ్వరునిపైన అపార ప్రేమా విశ్వాసాలతో పాటు, నిరంతర నామజపం వుంటే ఆయన నీ ముందు వ్రాలతాడు” అని గురువు చెప్పాడు. పన్నెండేళ్ళ క్రితం, నామోచ్చారణ యందు అమిత విశ్వాసం అవసరమని చెప్పిన సన్యాసి మాటలు అలక్ష్యం చేసి, అమూల్యమైన కాలం వృథా చేసినందుకు విచారించాడతడు.



## విశ్వపూజ

**– స్వామి ఓంకార్**

బాహ్యపూజ, మానసపూజ, ఆత్మపూజ అని, మనము బోధపర్చుకొనుటకు, పూజలను మూడురీతులుగా విభజింపవచ్చును.

1. బాహ్యపూజ గురించి తెలియనివారెవ్వరును ఉండరు. ఏలనన, లోకములో ప్రతీ మానవుడు, దుర్లభమైన మానవజన్మను పొందగలిగితినని గ్రహించినచో, దైవమును, ఏదో ఒక విధమైన ఆకారములో పూజించుచు, గమ్యస్థానమును జేరుటకు ప్రయత్నించు చుండును.

2. బాహ్యపూజా పునస్కారములను, బాహ్య చిహ్నములను వదలి, మానసికముగా, తమ యిష్టదైవమును, తమ హృదయస్థానమునందో, భ్రూమధ్యముననో, నిరంతరము ధ్యానించు ఆదర్శమైన, పరమ పావనమైన జీవితములను గడిపెడి మహనీయులను గూడ, అచ్చటచ్చట మనము గాంచుచునే యుంటిమి.

3. ఇక ఆత్మపూజ జేయు మహనీయులో, వీరు చాల అరుదు. వీరే విశ్వపూజ జేయు మహాత్ములు. ఏలనన విశ్వపూజ అన్నను, ఆత్మపూజ అన్నను ఒక్కటే! ఈ పూజకు పుష్పములు ఫలములు, ధూపదీప నైవేద్యములు అవసరములేదు.

ఈ విశ్వపూజలో హృదయస్థానమును, భ్రూమధ్యస్థానమును మీరి, ఆత్మస్థానము నందే, బ్రహ్మవిధులు నిరంతరము ఆత్మపూజను సహజముగా అహర్నిశములు జరుపుచుండిరి.

లోకములోయున్న పూజలన్నిటిలో యీ విశ్వపూజయే మహోత్కృష్టమైనది. ఈ మహాపూజయే అద్వితీయమైన భావనతో, అప్పుడిప్పుడనక నిరంతరమును జరుగుచున్నది. ఇట్టి మహాపూజను చేయువారి జీవితములు ధన్యవంతములు. ఈ దివ్యమైన విశ్వపూజలో నేను పూజ చేయుచుంటిననెడి భావనయేలేదు. ఆ పూజ అహర్నిశములు తనకు తెలియకుండగనే నిరంతరము జరుగుచున్నది.

**ప్రశ్న:** ఆ దివ్యమైన పరమపావనమైన, సహజమైన విశ్వపూజయెద్ది?

**జవాబు:** అదియే విశ్వపూజ, ఆత్మపూజ, సోహం భావనతో నిరంతరము జరుగుచున్న మహాపూజ.

ఈ మహాపూజ, మనుజుడు నిద్రపోవుచున్నను, బాధలో వున్నను యెన్ని పని తొందర్లలో, అవస్థలలో వున్నను నిరంతరము జరుగుచునే యున్నది. ఈ మహాపూజలో ప్రతీ వ్యక్తియు, తెలిసియున్నను, తెలియకున్నను యిమడ్చబడియే యుండెను. ఏలనన, యీ సోహం పూజలో, అజపగాయత్రిపూజలో, బ్రహ్మాండములన్నియు యిమడ్చబడియున్నవి.

జాగ్రద్స్వప్న, సుషుప్తి అవస్థలలోగూడ, యీ విశ్వపూజ అహర్నిశములు ప్రతీ మానవునియందును, సహజముగా జరుగుచునేయున్నది. తనకు తెలిసియున్నను, తెలియకున్నను, సోహం మహామంత్రము సదా స్వాభావికముగా, వాక్కుతోగాక, శ్వాసతో, అనుభవింపబడుచునే యున్నది. అదే నేను, అదే నేను, ఆత్మనే నేను, నేను ఆత్మ. సోహం, సోహం అని, ప్రతీశ్వాసయు, శబ్దరహితమైన శబ్దములో ఉచ్ఛరించుచున్నది.

మానవుడు, కండ్లు ఉండియు గ్రుడ్డిగా, చెవులు ఉండియు చెవిటిగా, మనస్సు ఉండియు జడుడుగా ప్రవర్తించుట విచారకరము. విశ్వపూజ నిరంతరము, రాత్రింబగళ్ళు జరుగుచున్నను, మానవునకు, ఆ జ్ఞప్తి, ఆ స్పర్శ. ఆ అనుభవమే లేకుండుట చాల

విషాదకరమైన అంశము. అమృతము నిరంతము తనలో ప్రవహించుచున్నను, అమృత పానము జేసి, శాంతిని బడయుటకు బదులు, ప్రవృత్తిపరుడైన మనుజుడు, తన యింద్రియములను బాహ్యవిషయముల వైపు, పరుగెత్తించుచు, విషమునే గ్రోలుచు, తృప్తి పొందుచుండుట, చాలా లజ్జాకరమైన, ఏహ్యమైన దుస్థితి. అనుభవనీయులైన, యోగి పుంగవులు వారి సాధనలచే ప్రతి మానవుడును తనకు తెలిసియున్నను, తెలియకున్నను, నిత్యము రోజునకు 21,600 మార్లు ఉచ్ఛ్వాసని శ్వాసములలో మహాపూజను, సోహం భావనతో జరుపుచుండెనని వచించియుండిరి. అహర్నిశములు ఈ మహాపూజ జరుగుచున్నను ఒక్క నిమిషమైనను, ఒక్క శ్వాసనైనను, దినమునకు ఒక్కసారియైనను అనుభవింపజాలని, మానవులను, మనుష్యమాత్రులని జెప్పుటకు సిగ్గుపడవలసియున్నది.

ఈ విశ్వపూజ, సన్నిహితులు, దూరస్థులు, స్నేహితులు, విరోధులు అనెడి భేదభావన లేకుండ అందరినీ ఒక్కటిగా జేయుచున్నది. ఎన్నటికైనను ప్రపంచములో శాంతిస్థాపన చిరస్థాయిగా జరుగవలెనన్న యీ మహాపూజయే. విశ్వపూజయే, సోహం భావనయే కీలకముగా, చక్కనైన, తప్పనిసరియైన రాజమార్గముగా, ప్రత్యక్షముగా, బట్టబయలుగా వెలుంగవలెను. బాహ్యపూజలవల్ల మానవుడు, వైకుంఠమునకు వెళ్ళవచ్చును. మానస పూజవల్ల మనోశాంతిని బడయవచ్చును. గాని జన్మరాహిత్యమును బడయుటకును, లోక శాంతికి తోడ్పడుటకు, మానవకళ్యాణమునకు యీవిశ్వపూజయే మూలకారణమైయున్నది.

ఈ విశ్వపూజలవల్ల సముద్రములో కెరటములు ప్రణవగానముతో నిరంతరము ఆరాధన జేయుచున్నవి. పక్షులు ఓంకారమును పాడుచున్నవి. గాలి వీచుచున్నది. సూర్యుడు ఆత్మ తేజస్సుతో ప్రకాశించుచుండెను. నక్షత్రములు, మిణుకు మిణుకు మనుచు సోహం భావననే చాటుచున్నవి. మనుజునిలో, కదలెడిది, మెదలెడిది, ఆలోచించెడిది వ్యక్తమైనదంతయు యీ సోహం భావనయే.

ఆత్మస్వరూపమే, నామరూపములన్నింటిని సృష్టినంతను వ్యాపించియున్నది. చలనము అంతకును, ప్రతీ పనికిని ఆత్మయే కారణము. పాలలో వెన్న యిమిడియున్నట్లు సృష్టిలో పరబ్రహ్మము నిబిడీకృతమై యుండెనని, బ్రహ్మవిదులు పలుకుచుండిరి. గాన యీ విశ్వమంతయు నిరంతరము, విశ్వపూజలోనే ఆడుచు తేలుచున్నది.

కెరటము సముద్రమునుండి ఉద్భవించి, అందేయుండి మరల సముద్రమునందే లీనమవుచున్నట్లు యీ బ్రహ్మాండములన్నియు, అఖండమైన, సోహంనుండి వచ్చి సోహంలోనె యుండి, సోహంలోనే లీనమవుచున్నవి. ఇక వ్రాయుటకుగాని, జెప్పుటకు గాని, వర్ణించుటకుగాని ఏమియున్నది? సోహం భావనను యెప్పుడో యెన్నడోగాక, యిప్పుడు, యిచ్చట అనుభవించుటే ముఖ్యము.

ప్రియమైన పాఠకా, ఒక్కతరి నిమీలిత నేత్రుడవై అంతర్ముఖ దృష్టిచే, నీ జన్మహక్కై నిరంతరము నీలో వెలుంగుచున్న “సోహం” మహామంత్రమును నీ ఉచ్ఛ్వాస నిశ్వాసములలో 21,600 మార్లు అజపగాయత్రిగా ప్రవహించుచున్న విశ్వమంత్రమును యీ క్షణము నుండియైనను గుర్తించుచు గానిని అనుభవించుచు గమ్యస్థానమును జేరుదుము. విశ్వపూజ నిన్ను ఆహ్వానించుచున్నది. తరించుట కిదియే సమయము.

**ఈక్షణమే నీది సోహమస్మి.**

**లోకాస్సమస్తా స్సుఖినోభవంతు, ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః**



## FORM-IV

(SEE RULE - 8)


| | | |
|---|---|---|
| 1. Name of the Magazine | : | SANTI (Telugu Monthly) |
| 2. Place of Publication | : | The Mission of Peace Sri Santi Ashram, Via Sankhavaram, Thotapalli, Kakinada Dist. 533 446. A.P. |
| 3. Periodicity of the Publication | : | Quarterly |
| 4. Printer's Name and address | : | Partners Sri G.V. Rao and Sri. G.V. Madhu Mohan, Mohan Graphics, D.No. 12-1-40, Jawahar Street, Kakinada–533 001. Kakinada Dist. A.P. |
| Whether Citizen of India | : | Yes |
| (if Foreigner, State the Country of Origin) | : | Not Applicable |
| 5. Publishers Name | : | S.Bheemeswara Rao |
| Whether Citizen of India | : | Yes |
| 6. Editor's Name | : | Swamini Vinamrananda |
| 7. Address | : | The Mission of Peace, Sri Santi Ashram, Via Sankhavaram, Thotapalli, Kakinada Dist. -533 446. A.P. |
| 8. Name and address of Individuals who own the paper and more than one Percent of the total capital | : | The Board of Trustees and the Committee of Management of The Mission of peace, Sri Santi Ashram, (Regd). Sri Santi Ashram Post, Via Sankhavaram Kakinada Dist., A.P. – 533 446. |

I, **S.Bheemeswara Rao**, Publisher, The Mission of Peace, Sri Santi Ashram, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**S.Bheemeswara Rao**
Publisher
The Mission of Peace,
Sri Santi Ashram

## వార్తలు

## కార్యక్రమములు

**తేది. 06-03-2026 (శుక్రవారం):** ఓంకారస్వామి పాదుకాపూజ, శ్రీ గంగాదేవి అర్చన, పూజ్యశ్రీ శారదానంద మాతాజీచే నిర్వహించబడింది.

**తేది. 10-03-2026 (మంగళవారం):** కాకినాడ, కోటగిరిలో వృద్ధులకు బియ్యం, పప్పులు వితరణ చేయబడినవి.

**తేది. 12-03-2026 (గురువారం):** పూజ్య మాతాజీ వారి నిర్యాణ మందిరమునకు ఉ: 10.40 ని॥లకు శంకుస్థాపన చేయబడినది.

**తేది. 24-03-2026 (శుక్రవారం):** ఓంకారస్వామి పాదుకాపూజ, శ్రీ గంగాదేవి అర్చన, పూజ్యశ్రీ శారదానంద మాతాజీచే నిర్వహించబడింది.

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ :7382009962<br>రిసెప్షన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్మోనా రోడ్,<br>కోటగిరి-643217, నీలగిరిజిల్లా,<br>తమిళనాడు,<br>ఫోన్ : 04266- 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే, పెదవాల్తేరు-530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట,పిఠాపురం-533 450<br>కాకినాడ జిల్లా |

Website : www.srisantiashram.org

సత్యనిష్ఠను అవలంబించండి. పన్నెండు సంవత్సరాలు త్రికరణశుద్ధిగా సత్యవ్రతపాలన చేసినవారు సంకల్పసిద్ధులవుతారు.

అసహనంతో ఒరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పు వహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది.

**-స్వామి వివేకానంద**



## విరాళములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ కర్పూరం మురళిబాబు గారు (శాంతి ఆశ్రమం) | 10,000/- |
| 2. | శ్రీ ఎస్.గణపతిరావు గారు, శ్రీమతి ఇంద్రాణిగారు (రాజమండ్రి) | 5,000/- |
| 3. | శ్రీ సి.శ్రీనివాస్ గారు, C/o శ్రీ సత్యసాయి హెల్త్&ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (బెంగుళూరు) | 10,000/- |
| 4. | శ్రీ గాదిరాజు సుబ్బరాజు గారు (విశాఖపట్నం), గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 5. | శ్రీమతి పెన్మత్స పద్మావతి గారు (హైదరాబాదు), గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 6. | శ్రీ లంకా దినకర్ గారు (విశాఖపట్నం) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 7. | శ్రీ పుప్పాల శంకర్ గారు (కాకినాడ) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 8. | శ్రీ కౌశిక జగన్నాధ గాంధీ గారు, గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 9. | శ్రీ కౌశిక వెంకట గాంధీ గారు, గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 10. | శ్రీమతి ముత్తంగి భరతలక్ష్మి గారు (కాకినాడ) | 10,000/- |
| 11. | శ్రీ యలమల అభిమన్యు సాయి గారు (విశాఖపట్నం), గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 12. | శ్రీమతి కర్రి నిత్య గారు (విశాఖపట్నం) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 13. | శ్రీ కర్రి విక్రమ్ గారు (విశాఖపట్నం) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 14. | శ్రీ కె. శ్రీనివాస్ గారు (విశాఖపట్నం) | 10,000/- |
| 15. | శ్రీ ఎస్.భీమేశ్వరావు గారు (విశాఖపట్నం), విద్యాఖర్చులు నిమిత్తం | 30,000/- |
| 16. | శ్రీ దండు వెంకట నర్సింహరాజు గారు (శాంతిఆశ్రమం), గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 17. | శ్రీమతి కె.భారతీ సుధాకరరెడ్డి గారు (తిరుపతి) | 10,116/- |
| 18. | శ్రీమతి సి.హెచ్.సుచరిత గారు గారు (విజయవాడ), విద్యాఖర్చులు నిమిత్తం | 5,00,000/- |
| 19. | శ్రీమతి ఆర్.వసుమతి నాయుడు గారు (పూణె), వీరి భర్త శ్రీ ప్రభాకర్‌గారి జ్ఞాపకార్థం | 4,000/- |
| 20. | శ్రీ మట్టా జమిందార వెంకటేష్ గారు (కాకినాడ), గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 21. | శ్రీ డా.జి.వి. కృష్ణారావు గారు (గుంటూరు) | 5,000/- |
| 22. | శ్రీమతి నల్లమిల్లి సులోచన గారు (రాజమండ్రి) | 13,000/- |
| 23. | శ్రీ పైడా వెంకటేశ్వరరావు గారు (కాకినాడ) | 3,000/- |
| 24. | శ్రీమతి బుయ్యన జయశ్రీ గారు (హైదరాబాదు) | 5,000/- |
| 25. | శ్రీమతి ఆర్.రమాదేవి గారు (వేళంగి) | 10,000/- |
| 26. | శ్రీమతి అల్లూరి లక్ష్మీనరసయ్య గారు (శాంతి ఆశ్రమం) | 5,000/- |
| 27. | శ్రీ యెలుగుల శివకేశవరావుగారు జ్ఞాపకార్థం (చింతలూరు)<br>వీరి కుటుంబసభ్యులు గరుకు స్తంభం నిమిత్తం | 10,000/- |
| 28. | శ్రీమతి పందిరి లక్ష్మిగారు (శాంతి ఆశ్రమం) | 3,000/- |
| 29. | శ్రీ రెడ్డి వెంకటరావు గారు (కాకినాడ) | 5,000/- |
| 30. | శ్రీ కె.అశోక్ గారు, వి. రఘుగారు, మరియు టి.సోమశేఖర్ గారు (బెంగుళూరు) | 10,000/- |
| 31. | శ్రీ లేటు గరిమెళ్ళ సన్యాసిరావు గారు (విజయనగరం) | 3,116/- |
| 32. | శ్రీ కొమరగిరి వెంకట రామారావు గారు (రాజమండ్రి) | 10,000/- |
| 33. | పూజ్యశ్రీ స్వామి రమణభగవాన్ గారు (అరుణాచలం) | 5,000/- |

34. శ్రీ రాపాక సుబ్రహ్మణ్యం గారు (రామచంద్రపురం)
వీరి మేనత్తగారు (లేటు) శ్రీమతి కొర్లేపర సత్యవతి గారి జ్ఞాపకార్థం 10,000/-
35. శ్రీ జి.ఎమ్.వి. రమణ గారు (ఢిల్లీ) 10,000/-
36. శ్రీ పైడా వెంకట నారాయణ గారు, కళ్యాణిగారు, స్వర్ణ గారు, కిషోర్‌గారు,
శ్రేయాష్‌గారు, ఉదయ్ గారు,మంగేష్ గారు (కాకినాడ) 12,000/-
37. శ్రీ పైడా శ్రీరామకృష్ణయ్యగారు (కాకినాడ) 10,000/-
38. శ్రీ కె.ఈశ్వరరాజు గారు 10,000/-
39. శ్రీ కె.ఎమ్.ఎమ్.కృష్ణరాజు గారు 10,000/-
40. శ్రీమతి వేల్పూరి సీతాదేవి గారు (విశాఖపట్నం) 1,00,000/-
41. శ్రీ మురాల అరుణరాజు గారు (కాకినాడ) 5,001/-
42. శ్రీ ఎన్.పవన్‌కుమార్ రెడ్డి గారు (హైదరాబాదు) 5,000/-
43. శ్రీమతి ఆర్.వసుమతినాయుడు గారు (పూణె) 19,000/-
44. శ్రీమతి జి.కన్యాకుమారి గారు & ఫ్యామిలీ (హైదరాబాదు) 20,000/-
45. శ్రీ జొన్నలగడ్డ ప్రభాకర్ గారు (హైదరాబాదు) 10,000/-
46. శ్రీ పూజ్య జపానందస్వామి గారు (శాంతిఆశ్రమం) 10,000/-
47. కుమారి కంచిబొట్ల వల్లీదేవసేనగారు (హైదరాబాదు) 3,000/-

### శాశ్వత అన్నదానం

1. డా॥ వీపూరి సుదర్శన్ గారు (సూర్యాపేట), పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ వారి జ్ఞాపకార్థం 10,000/-
2. శ్రీ మండా సత్యనారాయణరెడ్డి గారు (కాకినాడ)
వీరి తండ్రి శ్రీ వీరరాఘవరెడ్డి గారి జ్ఞాపకార్థం 10,000/-
3. డా॥ వీపూరి సుదర్శన్ గారు (సూర్యాపేట)
వీరి తల్లి శ్రీమతి లక్ష్మీనరసమ్మ గారి జ్ఞాపకార్థం 10,000/-
4. శ్రీ కృష్ణరాజు గారు, శ్రీమతి మంజువాణిగార్లు (హైదరాబాదు)
శ్రీ కె. పిచ్చిరాజు గారి జ్ఞాపకార్థం 10,000/-
5. శ్రీ డా.తుమ్మలపల్లి అశోక్‌కుమార్‌గారు, మరియు తుమ్మలపల్లి మహర్షి గారు,
వీరి తండ్రిగారు శ్రీ టి.రాంబాబు గారి పుట్టినరోజు సందర్భముగా (చేబ్రోలు) 10,001/-
6. శ్రీ బైపల్లి ధుర్యోధన్ గారు (విశాఖపట్నం) వీరి కుమార్తె
శ్రీమతి కోరాడ శ్రీలక్ష్మిగారు పుట్టినరోజు సందర్భముగా 10,000/-
7. శ్రీ బైపల్లి దుర్యోధన్ గారు (విశాఖపట్నం)
పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి ఆరాధన సందర్భముగా 10,000/-
8. శ్రీ అరిగెల వెంకట అప్పారావు గారు (పుటపర్తి)
శ్రీమతి అరిగెల లీలారావు గారి జ్ఞాపకార్థం 50,000/-
9. శ్రీమతి కొల్లి ప్రభావతి గారు (విశాఖపట్నం)
వీరి తల్లిగారు శ్రీమతి తొందూరు సుశీలగారి జ్ఞాపకార్థం 10,000/-



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 5వ తేదీన పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ.100/-, జీవిత చందా రూ.1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం.11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

మొదట మీరు పవిత్రులు కండి. ప్రపంచమంతా పవిత్రంగా కనబడి తీరుతుంది.

సుఖాలను త్యజించమని వేదాంతం చెప్పదు. కానీ వాటిని అతిక్రమించి, అతీతులవమని అంటుంది.

వేదాంతంలోని భగవంతుడు ఒక వ్యక్తి కాదు. ఒక అవ్యక్త తత్త్వం. మీరు, నేను, పిల్లి, ఎలుక, ఇలాంటి అన్ని రూపాలు ఆయన అభివ్యక్తీకరణలే. ఆయన స్వర్గం అంతటా వ్యాపించి ఉంది.

వేదాంత దృక్పథంలో పాపమనేదే లేదు. పొరపాట్లు మాత్రమే ఉన్నాయి. మీరు పాపాత్ములనీ, ఎందుకూ పనికిరానివారనీ అనడమే వేదాంతం దృష్టిలో పెద్ద పొరపాటు. –స్వామి వివేకానంద

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57,
Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2024-2026

## SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | |
|---|---|
| 1. Auto Biography of swami Omkar (2 Volumes) | Rs. 150/- |
| 2. Life and Teachings of Swami Omkar | Rs. 10/- |
| 3. Soham | Rs. 10/- |
| 4. Cosmic Fast | Rs. 20/- |
| 5. Meditation | Rs. 10/- |
| 6. Om Japa | Rs. 10/- |
| 7. Control of Mind | Rs. 30/- |
| 8. Cosmic Flashes | Rs. 10/- |
| 9. In the Hours of Silence | Rs. 10/- |
| 10. The Soul of Omkar | Rs. 10/- |
| 11. How I learned English | Rs. 10/- |
| 12. Reincarnation of my Little Sister | Rs. 10/- |
| 13. God Realization Now and Here | Rs. 10/- |
| 14. Mystic Prayers and Poems | Rs. 20/- |
| 15. The Divine Voice of Omkar | Rs. 40/- |
| 16. Auto Biography of Omkar (Revised Edition) | Rs. 100/- |
| 17. Petals of Peace | Rs. 20/- |
| 18. The Story of my life and Work | Rs. 10/- |
| 19. Priceless legacy of Swami Omkar | Rs. 10/- |
| 20. The Four Initiations | Rs. 10/- |
| 21. Musings | Rs. 20/- |
| 22. Peace Prayer | Rs. 20/- |

**THE MISSION OF PEACE**
**శ్రీ శాంతి ఆశ్రమము**
పోస్టు: శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446
కాకినాడ జిల్లా, (ఆం.ప్ర.)
ఫోన్: 7382009962
email: srisanthiashram@gmail.com
www: www.srisantiashram.org

Book Post

_______________

_______________

_______________

Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda